మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 167 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 14 జూన్ 2025



## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

హైదరాబాద్,13(పీసీడబ్ల్యూ న్యూస్):సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వోగా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ మిగతావి 2లో

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా..?
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



అహ్మదాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్): అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. మిగతావి 2లో

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు

# ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా మిగతావి 2లో



## 16న విచారణకు రండి

- కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో మిగతావి 2లో

### తెలంగాణలో మరో ఐదు రోజులు

## భారీ వర్షాలు..!



హైదరాబాద్,13(పీసీడబ్ల్యూ న్యూస్): రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, మిగతావి 2లో



## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

- అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు

హైదరాబాద్,13(పీసీడబ్ల్యూ న్యూస్): మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు.జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

### ఎసిబి నోటీసులు ముమ్మాటికీ

# కక్షసాధింపే...

- యథేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు



హైదరాబాద్,13(పీసీడబ్ల్యూ న్యూస్):ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నా రని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసు లే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీ సేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని మిగతావి 2లో

### ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా

# రైతు భరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్): ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రఘునాథ పాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణిం చారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించా రు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 మిగతావి 2లో

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

(మొదటి పేజీ తరువాయి)

నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

## 16న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.


## దళితులపై అక్రమ కేసులు దారుణం

### - జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా

**హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కా రు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యా యమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థాని కులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావి ంచనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరా లను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించ డమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా..?

- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడింట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభు త్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజర వడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెం డింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థ తను చాటుకుంటున్న విచారణల కోసం ప్రజాధనాన్ని వృథా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ-సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణ కు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు-ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు-బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు-నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే...

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబా ద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ-తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### ● వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

**హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్టమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు-తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు-సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతు భరోసా ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చు కుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడిం చారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పా రు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచి ంచారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు-, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ. 6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు.పామాయిల్ ఉత్పత్తిపై ప్రాము ఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు- అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలం గాణలో మినిమం గ్యారెంటీ- ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్‌లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చి న తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు




**హైదరాబాద్,జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

# ఓసీలకు ఉత్తమ శాఖలు.! బీసీలకు ఉత్తుత్తి శాఖలా.!!

- 16% ఉన్న అగ్రవర్ణాలకు 7 మంత్రి పదవులు- ఇది ఎక్కడి న్యాయం!
- 86 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 8 మంత్రి పదవులా!
- ఇదెక్కడి సామాజిక న్యాయం
- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

**హనుమకొండ, జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రివర్గంలో ఓసీలకు ఉత్తమ శాఖలను కేటాయించి, బీసీలకు ఉత్తిత్తి శాఖలను కేటాయించడం దేనికి నిదర్శనమని, ఇది బీసీ సామాజిక వర్గానికి సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం పాటిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలకు విలువ లేదా అని అన్నారు. రాష్ట్ర జనాభాలో 16 శాతం ఉన్న అగ్రవర్ణాలకు అత్యంత కీలకమైన బడ్జెట్ ఉన్న 7 మంత్రి పదవులను కేటాయించి, 86 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత లేని బడ్జెట్ లేని 8 మంత్రి పదవులను కేటాయించడం ఇదెక్కడి సామాజిక న్యాయం అంటూ నిలదీశారు. ఓసీ మంత్రులు కోమిటిరెడ్డి వెంకటరెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ, శ్రీధర్ బాబుకి



ఐటీ, పరిశ్రమల శాఖ జూపల్లి కృష్ణారావు ఎక్సైజ్ శాఖ, టూరిజం, మంత్రి, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ శాఖలు ఎలా అన్ని ప్రాధాన్యత, బడ్జెట్ ఉన్న శాఖలు వారికి కేటాయించి, ఏమి ప్రాధాన్యత మరియు బడ్జెట్ లేని శాఖలు బీసీలకు కేటాయించడం జరిగింది. బీసీ మంత్రులకు బస్సులు, గుడులు, చెట్లు, బర్లు, గోర్లు, చేపలకు సంబందించిన శాఖలు కేటాయించి బీసీలకు కూడా మంత్రులను చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం జరుగుతుంది. ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలనలో మాత్రం సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. మిగిలి ఉన్న 3 మంత్రి పదవులలో రెండు బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా మంత్రివర్గంలో మార్పులు చేసి ప్రాధాన్యత కలిగిన మంత్రి పదవులను బీసీలకు కేటాయించాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

- విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ప్రతి మహిళ స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలలో సభ్యురాలుగా చేరాలి
- పేదల సంక్షేమం కోసం అనేక పథకాల అమలు
- రాష్ట్ర పంచాయతీరాజ్, శాఖ మంత్రి ధనసరి సీతక్క








**మహబూబాబాద్ జిల్లా, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ తదితర కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు. గత 10 సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించే పథకం ఎవరు ప్రవేశపెట్టలేదని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు. ఇప్పటికే మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామ ఐక్య సంఘాలకు మహిళ పొదుపు సంఘాలకు బస్సు రుణాలు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మంజూరు, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్ యూనిఫార్మ్ స్టిచ్చింగ్ కోసం మహిళల సంఘాలకు జతకు 75 రూపాయల చొప్పున అందించి అటు వారి ఆర్థిక అభివృద్ధితో పాటు తోడ్పాటునందించటం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల నిర్మాణం ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాకు మరిన్ని కలిపి రావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ప్రతి అంగన్వాడి కేంద్రానికి పౌష్టిక ఆహారం అందిస్తూ ఎగ్గ బిర్యానీ నూతన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు అత్యధిక శాతం పెంచిన ప్రభుత్వం మనదే అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజ్ , పాకాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాల కొత్తగూడం గంగారం వరకు సాగు నీరును ఇవ్వడం కోసం ప్రత్యేక కార్యచరణ చురుకుగా కొనసాగుతుందని తెలిపారు. అంతకుముందు మండలంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గోవిందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. బోయ రజిత- శ్రీను, దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్, గంగారం కొత్తగూడా మండలాల తహసిల్దారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సిబ్బంది ఉన్నారు.

# బయ్యారం చెరువుకు రిక్త హస్తం.. జర దేకో సీఎం సాబ్

- ముగ్గురు మంత్రులు బయ్యారాన్ని ఎడారి ప్రాంతంగా చేసేందుకు కుట్ర..
- జిల్లాలో మంత్రులు ఉండి లేనట్లే.. ఎమ్మెల్యేలు నామ్ కి వాస్తే..
- సీతారామను దౌర్జన్యంగా పాలేరుకు తరలింపు..
- అదే దారిలో మున్నేరు వాగును తరలిస్తున్న వైనం..
- తరాలు గడుస్తున్న చెరువు కాలవల శాశ్వత నిర్మాణాలకు నిధుల శూన్యం...
- ఎట్టి పరిస్థితులలో గోదావరి జలాలను బయ్యారం చెరువు తరలించాల్సిందే..లెఫ్ట్ పార్టీలు గరం.. గరం..




**బయ్యారం, జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం చెరువు కాలువల శాశ్వత మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని, బయ్యారం చెరువుకు గోదావరి నీళ్లు యివ్వాలని కోరుతూ లెఫ్ట్ పార్టీ లైన సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మండ రాజన్న, కలింగ రెడ్డి, బిల్లకంటి సూర్యనారాయణ లు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా వివక్షతకు గురవుతూనే ఉందని, అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనా ఇంత వరకు చెరువు కాలువలు, తూములు రిపేరు చేయకుండా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. బయ్యారం చెరువు తూముల ద్వారా నీరు వదిలితే నిరుపయోగంగా ప్రతి సంవత్సరం వృధా అవుతున్నయన్నారు. బయ్యారం చెరువు తెగిన సందర్భంలో తెగిన కట్టను పోయడం తప్ప అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. అంతే కాకుండా ఏజెన్సీ ప్రాంతం గుండా పారుతున్న గోదావరి తలాపున ఉన్నా చెప్పుకోవడమే తప్ప అక్కరకు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం జిల్లాలో మంత్రులు ఉన్న మాకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యేల పరిస్థితి అదే తీరులో ఉందని విస్తు పోయారు. ఆంధ్ర వలస వాదులు మరొకసారి జలదోపిడికి పాల్పడుతున్నారని దానికి సాక్ష్యం సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకి రావలసిన నీళ్ల నాడు టిడిపి ప్రభుత్వం నుండి బి ఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు బయ్యారం చెరువుకు చుక్క నీళ్లు రానీయకుండా పాలేరు తరలించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇదే దారిలో మున్నేరు ను పాలేరు తరలించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ముగ్గురు మంత్రులు బయ్యారాన్ని ఎడారి ప్రాంతంగా చేసేందుకు కుట్ర చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. తక్షణమే కాలువలు డ్రాపులు వెంటనే చేపట్టాలని, గోదావరి జలాలు బయ్యారం చెరువుకు అందించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో దశల వారి ఆందోళన తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంబూరి మధు,రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం,రాకేష్, మురళి,వెంకన్న,ఏపూరి వీరభద్రం,అంగిరేకుల నాగేశ్వరరావు,చంటి, యాకయ్య,లచ్చయ్య, మంగీలాల్,సంఘన్న, వీరబోయిన ఐలయ్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇక్రిశాట్ స్కూల్లో పవన్ తనయుడికి అడ్మిషన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కుమారునికి ఇక్రిశాట్ స్కూల్లో అడ్మిషన్ తీసుకున్నారు. శుక్రవారం ఆయన స్వయంగా పాఠశాలకు వచ్చి తన కుమారుడికి అడ్మిషన్ తీసుకున్నారు. సింగపూర్ పాఠశాలలో అగ్ని ప్రమాదం లో మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో కొడుకుని ఆయన హైదరాబాద్ తీసుకువచ్చి ఇక్రిశాట్ స్కూల్లో చేర్పించారు.

## శాంతి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలపై సందర్శించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**- జిహెచ్ఎంసి సిబ్బందికి ఆదేశాలతో వెంటనే సమస్య పరిష్కారం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో డ్రైనేజీ జామ్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి తెలియజేయగా వెంటనే స్పందించి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. నిన్న ఉదయం కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ చెత్తా,చెదారంతో పేరుకుపోవడంతో వెంటనే కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో వెంటనే పూడికను తొలగింపజేసి సమస్యను పరిష్కరించారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్ పై రైతులకు అవగాహన కార్యక్రమం

**- రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్**

**హనుమకొండ ప్రతినిధి, జూన్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ వ్యాప్తంగా నేడు(శనివారం) నిర్వహించనున్న లోక్ అదాలత్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) వరంగల్ అర్బన్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్ సూచించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని సెర్ఫ్ కార్యాలయలో రైతులకు స్థానిక బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చే రుణాలు, బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. శనివారం జాతీయ వ్యాప్తంగా లోక్ అదాలత్ ఉన్నదని, వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మేనేజర్ల ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో పాల్గొని మొండి బకాయలను పరిష్కరించుకోవాలని ఎల్కతుర్తి ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ దేవుసింగ్ సూచించారు. కార్యక్రమం లో ఏపీఎం రవీందర్, సీసీ లు, రైతులు పాల్గొన్నారు.





# అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిసి గొర్రె సాగర్**

**చిట్యాల, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గుంట భూమి కూడా లేని పేదల పేర్లు తొలగించి భూస్వామి పేరు పెట్టించడం జరిగిందని చిట్యాల. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు ఇప్పటికైనా న్యాయ విచారణ చేసి అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ. వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్,బి ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు నవీన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు. ఎరుగొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, జిల్లా మండల నాయకులు దామెర రాజు, వీరాస్వామి, పెరుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రావీణ్య బాధ్యతలు స్వీకరణ

**- మాజీ కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్‌కు బదిలీ**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పి. ప్రావీణ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి ఐబీ గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ రవీంధర్ రెడ్డిలు మొక్కలు అందజేస్తూ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ఛాంబర్ లో నూతన కలెక్టర్ గా ప్రావీణ్య బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# కరీంనగర్-తిరుపతి రైలు సేవలకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్


South Central Railway
Press Release

Eight Special Trains between Tirupati and Karimnagar

**హుజురాబాద్, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నుండి తిరుపతికి వారానికి రెండుసార్లు రైలు సేవలను ప్రారంభించేందుకు కృషి చేసినందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వొడితల ప్రణవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ రైలు సేవలు ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉంటుందని ప్రణవ్ అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, స్థానిక ఎంపీ బండి సంజయ్‌లకు కూడా ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా మార్చి ఆధునీకరించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేస్తూ, జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని, మరిన్ని రైలు సర్వీసులు జమ్మికుంటలో ఆగేలా చూడాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. అలాగే, నిత్యం ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కూడా ఆయన కోరారు.

# గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం

**• 290 మంది దుర్మరణం • తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన TRS (D) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ... • 828 అడుగుల ఎత్తు నుంచి కూలిపోయిన విమానం.. • మెడికల్ కాలేజీలోకి దూసుకుపోయి లంచ్ చేస్తున్న మెడికల్ విద్యార్థులపై పడిన శకలాలు... • మృతి చెందిన ప్రముఖుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయరూపానీ. • మాటలకందని విషాదం... • హాస్టల్లో 50 మంది మెడికల్ విద్యార్థుల మృతి...**



**కరీంనగర్ జిల్లా,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో 290 మంది దుర్మరణం పొందడం చాలా విషాదకరమైన సంఘటన అని TRS(D) వ్యవస్థాపక అధ్యక్షులు,నరాల సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు TRS(D) తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అని తెలియజేశారు. 290 మంది మరణించడం చాలా పెద్ద సంఘటన. ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. విమాన యాజమాన్యాల బాధ్యత. విమానాలలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అనేక మంది దుర్మరణం చెందారు. ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా విమాన యాజమాన్యాలు మరియు ప్రభుత్వాలు జాగ్రత్త పడవలసిన అవసరం ఉన్నది. ఏదేమైనాప్పటికీ 290 మంది ప్రాణాలు కోల్పోవడం మాటలకు అందని పెను విషాదం. 290 కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.

# రాష్ట్ర రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చెయ్యండి:పిడిఎస్యు




**కరీంనగర్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వారి ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ హాజరై సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జూలై 12,13 తేదీలల్లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి నాయకత్వం హాజరవుతున్నది ,బోధించడానికి ప్రొఫెసర్ లు,మేధావులు వస్తున్నారు కరీంనగర్ జిల్లా ప్రగతిశీల శక్తులు, ఉద్యమ సానుభూతి పరులు,శ్రేయోభిలాషులు విజయవంతంకై కృషి చెయ్యాలని కోరారు. ఈ క్లాసులల్లో ప్రధానంగా ప్రజల మధ్య ఏర్పడిన ఆర్థిక అసమానతలు,ఉచిత విద్య,వైద్యం పట్ల పాలకవర్గాల నిర్లక్ష్యం వంటి అంశాలను చర్చించి ఉద్యమాలకు సన్నద్ధం అవుతాం అని మాట్లాడారు. అలాగే రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా మాటలకే పరిమితం అవుతున్నాడు,పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చెయ్యకుండా చేతులు ఎత్తేయడం దుర్మార్గమైనది ఈ విద్యాసంవత్సరంలో మొత్తం బకాయిలు విడుదల చెయ్యకపోతే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చరణ్, దిరాజ్ వంశీ,విష్ణు,వేణు, రాహుల్,రాకేష్, విజయ్, ప్రణయ్,సాయి,సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి...

**• బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**

**కరీంనగర్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి అకాల మరణం బాధాకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వైద్య రంగంలో భూంరెడ్డి పేరు తెలియని వాళ్ళు ఉండరని, . వైద్య రంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారన్నారు.స్వతహాగా సర్జన్ అయిన డాక్టర్ భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే వారిని తెలిపారు. దాతృత్వంతో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, వారి మన్నలను పొందిన మహానుభావుడు డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. డాక్టర్ భూంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**• వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్ఐ తిరుపతి**




**బయ్యారం,జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** నిబంధనలు పాటిస్తు విత్తనాలు, ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాంజీ హెచ్చరించారు. శుక్రవారం ఎస్సై తిరుపతితో కలిసి కొత్తపేట,గంధంపల్లి గ్రోమోర్, శ్రీ దివ్య విత్తన,ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్ బోర్డు, గోదాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి లేని బిటి-3 పత్తి రకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పని సరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పనిసరి అని, స్టాక్ బోర్డ్ రైతుకు కనిపించే విధంగా షాపు లో అమర్చాలని, స్టాక్ బోర్డుపై ఉన్న స్టాక్ రిజిష్టర్ లో సరిపడేలా ఉండాలన్నారు. గడు వు దాటిన విత్తనాలను రైతుకు అమ్మజూపితే లైసెన్స్ లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ జయశ్రీ మృతిపై ఎమ్ఆర్‌పిఎస్ నాయకుల ఆగ్రహం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిది, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని కరస్ గుత్తి ప్రభుత్వాసుపత్రిలో నిండు గర్భిణి స్త్రీ సరైన వైద్యం అందక మరణించింది. ఈ విషయంలో నారాయణఖేడ్ ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా బృందం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఇటీవల జరిగిన గర్భిణీ మహిళ జయశ్రీ మరణం గురించి సమగ్ర సమాచారం సేకరించింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వేదనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రసూతి సమయంలో సరైన వైద్య సేవలు అందకుండా, ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే జయశ్రీ ప్రాణాలు కోల్పోయారు. ఇది కేవలం వైద్య తప్పిదమే కాకుండా, వ్యవస్థాపిత అసమర్థతకు నిదర్శనం, అని అన్నారు. జయశ్రీ మృతి పై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. బాధ్యులైన వైద్య సిబ్బందిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ప్రతి గర్భిణీకి ప్రోటోకాల్ ప్రకారం వైద్యం అందించేలా సమగ్ర విధానం రూపొందించాలి. అని ఎమ్ ఆర్ పి ఎస్ బృందం ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తున్నట్లు అలిగె జీవన్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్ ఆర్ పి ఎస్ స్పష్టం చేస్తోంది. లేదంటే ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ బాట చేపడతామని హెచ్చరిస్తోంది అని ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అలిగె జీవన్ స్పష్టం చేశారు.

# క్రమశిక్షణతో చదువుకొని పాఠశాల, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి

**• ప్రిన్సిపాల్ మేకల రమేష్**





**చిట్యాల, జూన్13 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల కళాశాలలో. పాఠశాల ప్రారంభమైన సందర్భంగా సరస్వతీ పూజ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థిని విద్యార్థులందరికీ టెస్ట్ బుక్స్. నోట్ బుక్స్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ మేకల రమేష్ అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా చదువుకోవాలని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు నేటి బాలలే రేపటి పౌరులు గనుక మేము చెప్పేటటువంటి విద్యాబుద్ధులను చక్కగా నేర్చుకొని మంచి పేరు తీసుకు రావాలని అన్నారు ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. ధనలక్ష్మి సమీరా జోష్ణ వాసాల వెంకటేశ్వర్లు రాజు శివ దివ్య శ్రీలత ప్రసన్న భాస్కర్ రామస్వామి పుట్టరాజు ఎండి షబిరుద్దీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తిరుమలలో రామచంద్రు పదవి కోసం మొక్కును చెల్లించుకున్న తమ్ముడు లక్ష్మణుడు

**• తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రామచంద్రుని పదవి కోసం మొక్కు చెల్లించుకున్న బానోత్ లక్ష్మణ్ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా, కురవి జూన్13(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్ లు తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పదవి రావడంతో తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వారి కుటుంబ సభ్యులతో సహా స్వామివారికి తలనీలాలు సమర్పించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ ఉమ్మడి జిల్లా మరియు మహబూబాద్ పరిసర ప్రాంతాల్లోని గిరిజనులు ఎక్కువగా ఉన్నామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబాద్ పరిసర ప్రాంతాల్లోనే లంబాడి గిరిజనులు ఎక్కువ ఉండడం తో గతం 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ గిరిజన ప్రాంతమైన మహబూబాద్ జిల్లా అభివృద్ధిలోచుకోక అందులో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధిలో అట్టడుగున ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం గెలిచినాక తమ భుజాల మీద వేసుకున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షామని రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని తన దృష్టిలో పెట్టుకొని డోర్నకల్ గిరిజన ఎమ్మెల్యే అయిన రామచంద్రనాయక్ 53 వేల ఓట్లతో భారీ మెజార్టీతో గెలిచిన రామచంద్రనాయక్ ఏ పదవి ఇచ్చినా తక్కువేనని తనకి రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమించడం పట్ల డోర్నకల్ గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేశామని ఉన్నారు. త్వరలో ఆరు నెలలో గిరిజన ఎమ్మెల్యే అయిన రామచంద్రనాయక్ మంత్రి పదవి వస్తుందని అది దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి లోని డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ని తెలంగాణ రాజధాని అయిన హైదరాబాదు అభివృద్ధి ఎలా జరిగిందో దానికి భిన్నంగా మహబూబాద్ జిల్లా డోర్నకల్ తలపించేలా వారు కృషిచేసి ఈ ప్రాంతాన్ని 100% అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. 10 సంవత్సరాలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ రాష్ట్రాన్ని చక్కదిద్దే విధంగా శాయశక్తుల కృషి చేస్తుందని వారన్నారు. మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం కార్యకర్తలు ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్న బానోత్ లక్ష్మణ్ నాయక్.

# 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన అమృతకాలం.. దేశ వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టింది.

- సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, సబ్ కా సాత్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా మోదీ ప్రభుత్వ 11ఏళ్ల ప్రస్థానం... దిగ్విజయ ప్రయాణం..
- 11 ఏళ్ల లో,ఆపరేషన్ సింధూర్‌తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి చూపించిన మోడీ... గ్లోబల్ లీడర్ గా ప్రధానికి గుర్తింపు...
- స్టేట్లో కాంగ్రెస్ ఫెయిల్యూర్ గవర్నమెంట్...
- బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి





**కరీంనగర్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** 2014 లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందని, 11 ఏళ్ల మోదీపాలన అమృత కాలం లాంటిదని, ఇన్నేళ్లలో ప్రధాని మోదీ భారతదేశ దిశా దశ మార్చేసి, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టారని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా,సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతుందని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తల్లోజు ఆచారి మీడియాతో మాట్లాడారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ తో, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి, రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు . డబల్ ఇంజన్ సర్కార్ తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోఆర్డినేషన్ తో బిజెపి పాలిత రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. ఏ ఒక్క గ్యారెంటీని, ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసించడం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు, వివరాలను ఆయన ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు. తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్స్ రిజల్ట్స్ ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పార్టీ క్యాడర్ నిరంతరం రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి తగిన కృషి చేయాలన్నారు. మీడియా సమావేశానికి ముందు 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్ ను తెల్లోజు ఆచారి ప్రారంభించారు. అలాగే వివిధ రంగాల ప్రొఫెషనల్ తో మీటింగ్ జరిగింది. ప్రొఫెషనల్ మీటింగ్లో పలువురు మోడీ ప్రభుత్వ పనితీరు పై ప్రశంసలు కురిపిస్తూ మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, మాజీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతా మూర్తి, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజేంద్రప్రసాద్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, ప్రోగ్రామ్ ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా బొల్లిపెల్లి రాజు, ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**పరకాల, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా పరకాల ఆర్ సి ఉదయం రిపోర్టర్ బొల్లిపల్లి రాజు, ఏకు రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో పరకాల పట్టణానికి చెందిన రిపోర్టర్లు రాజు రవి కుమారులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా విరు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌కు కలిసిన మాజీ కార్పొరేటర్ మార్షల్...



**కరీంనగర్ టౌన్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కు నూతన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రఫుల్ దేశాయికి 44,వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ (మార్షల్) వారిని పూల ఓకేనిచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# మున్సిపల్ డివిజన్ల పునర్విభజనలో లోటుపాట్లను సరిదిద్దండి

- 26,28,34,36,,44,45,47,54 డివిజన్ల విభజన శాస్త్రీయంగా జరగలేదు
- బిజెపి నేతల కనుసన్నల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు విభజించారు
- అసంబద్ధమైన విభజనతో దళితులు, ముస్లింలకు తీరని అన్యాయం జరుగుతోంది
- రాష్ట్ర మంత్రులకు, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అహ్మద్..







**కరీంనగర్ టౌన్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల అధికారులు వెల్లడించిన డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఈ ప్రక్రియలో చాలావరకు లోటుపాట్లు చోటు చేసుకున్నయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, నూతన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంఐఎం పార్టీ పక్షాన తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులకు ఈవినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో, చాలావరకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు అధికారుల అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్ తో మరొక డివిజన్ కు, సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు. దళితులు ముస్లింలు, కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు లోప బహిష్టంగా అధికారులు కుట్రలు పన్నుతున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. బిజెపి నాయకుల కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలు ఉన్నాయని, ఈఅంశాలను పరిశీలిస్తే, తాను చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. 26,28, 34, 36, 54, 45, 47, 44 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని మరో డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ధి చేకూర్చే ఉద్దేశమున్నదో అర్థం చేసుకోవచ్చున్నారు. డివిజన్ల పునర్విభజనపై హైకమాండ్ ఆదేశాలతో అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోదన్నారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను గత మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులకు కూలంకషంగా విన్నవించడం జరిగిందని, డివిజన్ల పునర్విభజన పై జరిగిన లోటుపాట్లను, తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి వివరిస్తామని, ఎంఐఎం డివిజన్లకు సంబంధించిన అభ్యంతరాలను, పూర్వపరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడానికి త్వరలో హైదరాబాద్ వెళతామని పేర్కొన్నారు. దళితులు ముస్లింల ఓట్లకు తీవ్రంగా నష్టం కలుగుతోందని, దళితులు, ముస్లింలు ప్రజాప్రతినిధులు కావొద్దా అని ప్రశ్నించారు. ఆయా డివిజన్లలో పునర్విభజనలో జరిగిన లోటు పాట్లను సరిదిద్దేవరకు ఎంఐఎం పోరాటం ఆగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని డివిజన్ల పునర్విభజనలో జరిగిన అభ్యంతరాలను పరిశీలిస్తామని, లోటుపాట్లను సరిదిద్దెల చొరవ తీసుకుంటామని ఇద్దరు రాష్ట్ర మంత్రులు, నూతన మున్సిపల్ కమిషనర్ తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్

### - చిట్యాల పోలీసు ద్వారా అందజేత

**చిట్యాల, జూన్ 13(పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా చిట్యాల మండలంజడలు పేట గ్రామానికి చెందిన. దొడ్ల రమణారెడ్డి తను 8 నెలల క్రితం పోగొట్టుకున్న రియల్ మీ సెల్ ఫోన్ని. ceir పోస్టల్ ద్వారా చిట్యాల కానిస్టేబుల్ లాల్ సింగ్ గుర్తించి తీసుకురాగా చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మొబైల్ ని హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి చేతుల మీదుగా అందించడం జరిగింది




# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.. ఇంటర్ విద్యాశాఖ అధికారులు
- టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి





**ఖమ్మం జూన్13 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు.తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.





## మంత్రి అడ్లూరి నేతృత్వంలో సీఎంను కలిసిన ఎస్సీ, ఎమ్మెల్యేలు...

**హైదరాబాద్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులు శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ(మానకొండూర్), మందుల సామెల్ (తుంగతుర్తి), తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్ ), కాలె యాదయ్య(చేవెళ్ల) తోపాటు పలువురు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి కృతజ్ఞలు తెలిపారు. అంతేకాకుండా మంత్రివర్గంలో కొత్తగా చేరిన అమాత్యుడు వాకిటి శ్రీహరి, మరో సీనియర్ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి ఘన సన్మానం..



**కరీంనగర్ టౌన్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారీ ప్రఫుల్ దేశాయ్ ను డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా శుక్రవారం సాయంత్రం కలిశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రఫుల్ దేశాయ్ నీ కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ నూతన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సారథ్యంలో నగరం మరింత ప్రగతి పతంలోకి వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రఫుల్ దేశాయ్ ఒక దశ దిశ .. చక్కని ప్రణాళిక ..లక్ష్య సాధన తో కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తయారు చేస్తారనే నమ్మకముందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ కు ఒక మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## డిప్యూటీ స్పీకర్ను కలిసిన పిసిడబ్ల్యూ జర్నలిస్ట్

**సూర్యాపేట, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నూతనంగాతెలంగాణ రాష్ట్ర ఉప సభాపతిగా నియమితులైన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ను ఖమ్మం పిసి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి కూరపాటి నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# పట్టణ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్

● స్వయం సహాయక సంఘాలు మెప్మా సిబ్బందితో సమావేశం



**పరకాల, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల మున్సిపల్ ప్రాంతాలను మరింత అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 12వ రోజు శుక్రవారం రోజున నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ సూపర్డెంట్ ఇంజనీర్ వందరోజుల పనులను పరిశీలించడం జరిగింది. తొలితగా మున్సిపల్ కార్యాలయం నందు స్వయం సహాయ సంఘాలు మెప్మా సిబ్బందితో సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంఘం కమీషనర్ వందరోజుల ప్రణాళికలో స్వయం సహాయక సంఘాల మెప్మా సిబ్బంది నిర్వహిస్తున్న కార్యక్రమాలను వాటి వివరాలను నోడల్ అధికారి కి వివరించడం జరిగింది. అనంతరం పరకాల పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు అందిస్తూ పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో నోడల్ అధికారితో పాటు కమిషనర్ వెంకటేష్ మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభను విజయవంతం చేయండి...

● బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభ కన్వీనర్ ఎన్నం ప్రకాష్



**కరీంనగర్,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో 14వ తేదీ శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించుచున్న సంకల్ప సభను విజయవంతం చేయాలని సంకల్ప సభ కన్వీనర్ ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, సేవ, సంక్షేమ కార్యక్రమాలతో , అమృత కాలంగా కొనసాగిందని ఈ సందర్భంగా తెలిపారు. సంకల్ప సభ ఏర్పాట్ల కోసం శుక్రవారం రోజున సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూఇట్టి ప్రధాని మోదీ 11 ఏళ్ల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అందులో భాగంగా చేపట్టిన సంకల్ప సభ శనివారం రోజున కరీంనగర్ లోని వివేకానంద చౌక్ లో ( శివ టాకీస్ దగ్గర) నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సంకల్ప సభకు పశ్చిమ జోన్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు, శక్తి కేంద్ర ప్రముక్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చా ల బాధ్యులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ లు రాపర్తి ప్రసాద్, కొండపల్లి సతీష్, శానగొండ శ్రీనివాస్ (వాసు) రెడ్డెడ్డి శ్రీనివాస్ ( బాలు) తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బస్‌పాస్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ఏబీవీపీ నిరసన

**హుజురాబాద్, జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):**విద్యార్థుల బస్ పాస్ ఛార్జీల పెంపుదల ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో నేడు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. పెంచిన బస్ పాస్ ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ, ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మళ్లీ ఛార్జీలను పెంచడం విద్యార్థులను మరింత ఇబ్బందులకు గురిచేయడమేనని ఆయన అన్నారు.**ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు:** "ఫ్రీ బస్" హామీ కారణంగా సరిపడా బస్సులు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్నారని గోస్కుల అజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపడా బస్సులు నడపడం చేతకాని అధికారులు బస్ పాస్ ఛార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధమవుతున్నారని ఆయన మండిపడ్డారు. ఏబీవీపీ గతంలో అనేకసార్లు విద్యార్థులు ఎక్కువగా ప్రయాణించే మార్గాల్లో బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసినా, ప్రభుత్వానికి కనీస చిత్తశుద్ధి లేక విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందని ఆయన గుర్తు చేశారు.**ప్రభుత్వ హామీల అమలు తీరుపై సందేహాలు:** ప్రభుత్వం ఇచ్చిన "ఫ్రీ బస్" హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేయడానికే విద్యార్థుల మీద ఈ భారం మోపుతోందని ఏబీవీపీ భావిస్తుందని గోస్కుల అజయ్ అన్నారు. ఒకవైపు బస్సులు లేక, మరోవైపు విపరీతమైన ఛార్జీలతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లే అవకాశం తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.**ఏబీవీపీ హెచ్చరిక:**అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని, విద్యార్థులకు పాత బస్ పాస్ ఛార్జీలనే నిర్ణయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోందని అజయ్ స్పష్టం చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్ ఆర్యన్, నగర ఉపాధ్యక్షులు వినయ్, రాకేష్, తేజ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# బడిబాటతో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల పెరుగుదలే లక్ష్యం






**పరకాల, జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో నమోదు కార్యక్రమం పెంచేందుకు బడిబాట కార్యక్రమం శ్రీకారం చుట్టామని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తెలిపారు. శుక్రవారం.పరకాల మండలంలోని, ప్రాధమిక పాఠశాల, పరకాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సాముహిక అక్షరాబ్యాసం, ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారిని డి. వాసంతి ముఖ్యతిదిగ హాజరైనారు. విశేష అతిధులుగా జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఆర్డిఓ పరకాల, మున్సిపల్ కమిషనర్ పరకాల, మండల విద్యాశాఖాధికారి రమాదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పరకాల మధు, పాఠశాల శ్రేయోభిలాషులు ఉమా రఘుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సి.అర్.పి లు , మండల విద్యావనరుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరాభ్యాసం తర్వాత అతిధుల చేతుల మీదుగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.

# బోర్నపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిరోధక, ఆరోగ్య అవగాహన సభ

● ఐసిడిఎస్ ప్రాజెక్టు హుజురాబాద్ ఆధ్వర్యంలో బోర్నపల్లిలో అవగాహన సభ



**హుజురాబాద్, జూన్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం ఒకటి ,రెండవ సెంటర్లలో, ఐసిడిఎస్ ప్రాజెక్టు హుజురాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, మరియు గ్రామస్తులు పెద్ద




సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ ధనలక్ష్మి గారు హాజరై శుక్రవారం సభ విశిష్టతను మరియు బాల కార్మికుల నిరోధక చట్టాల గురించి వివరించారు. బాల కార్మికుల నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై ఆమె ప్రధానంగా దృష్టి సారించారు.స్థానిక సిడిపిఓ సుగుణ గారు మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం గురించి వివరిస్తూ, ఏఎన్ఎంలు, ఆశాలు గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. లోపోషణ ఉన్న పిల్లలను తక్షణమే పీహెచ్‌సీకి మరియు ఎన్ఆర్‌సీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలని స్పష్టం చేశారు. అలాగే, అంగన్‌వాడీ పాఠశాలల్లో ప్రవేశాల కోసం "అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని నిర్వహించి, అంగన్‌వాడీలలో నూతన సిలబస్ ప్రకారం బోధన జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఇరుసమ్ నాగరాజు గారు మాట్లాడుతూ, ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యత మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం అధికారి పర్వీన్ గారు పిల్లల రక్షణ మరియు బాల కార్మికుల నిరోధం గురించి మాట్లాడారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం నుంచి రోహిణి గారు అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్లి ఆర్థిక సాధికారత సాధించాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో పనిచేసే ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, సోషల్ వర్కర్ రమేష్, సిడబ్ల్యుసి శేఖర్, మహేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలు, ఆశాలు, మహిళా గ్రూపు కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామసభల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ మైనారిటీ నాయకుడు రహమత్ హుస్సేన్‌ను ఘనంగా సన్మానించిన ముస్లిం మైనారిటీ నాయకులు..

**కరీంనగర్ టౌన్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఇటీవలే నియమితులైన సీనియర్ మైనారిటీ నాయకుడు రహమత్ హుస్సేన్ తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు పర్యటనకు రావడంతో ఆయనకు మైనార్టి నాయకులు ఘన స్వాగతం పలికారు.కరీంనగర్ ఐబీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. షబ్బీర్, రాష్ట్ర కోశాధికారి ఎం.డి. షాదుల్లా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. దావూద్, జిల్లా సెక్రటరీ ఎం.డి. రియాజ్, జాయింట్ సెక్రటరీ ఫరూక్, అంకుస్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం రహమత్ హుస్సేన్ గారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. పార్టీకి ఆయన మద్దతు మైనారిటీ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ముస్లిం మైనారిటీల పాత్ర ఎంతో కీలకమని, అన్ని వర్గాల అభివృద్ధికే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు.



# నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి:జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**● వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..**

**● గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి ● సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్**








**జగిత్యాల జిల్లా,జూన్13(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ముందుగా1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతార, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్.ఐ లు దత్తాద్రి, సదకర్, కుమారస్వామి, సుధీర్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**● రహమత్ హుస్సేన్ టి.పి.సి.సి, ప్రధాన కార్యదర్శి**

**కరీంనగర్ టౌన్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకమై తొలిసారిగా కరీంనగర్ కు వచ్చిన రహమత్ హుస్సేన్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రహమత్ హుస్సేన్ మాట్లాడుతూ... గత నాలుగు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మైనార్టీల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత లేదని కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనారిటీలకు ఏం చేసిందని ప్రశ్నిస్తున్నా, మైనార్టీ సమస్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి బొమ్మ మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏం డి తాజ్ ,ఎస్ ఏ మోసిన్,అహమ్మద్ అలీ, పొన్నం సత్యం,హైమద్, పులి కృష్ణ,ఎండి అజీ మ్, అబ్దుల్ రహమాన్, ములకల ప్రవీణ్, సలీముద్దీన్, దిండిగాల మధు, ఎండి చాంద్, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, చింతల కిషన్, మూల జైపాల్, షబానా మహమ్మద్, అమీర్, హసీనా, షహేన్నా, జొన్నల రమేష్, బషీర్, బషీరుద్దీన్,కుంభాల రాజకుమార్, హనీఫ్, ఫిరోజ్, సయ్యద్, ఇమ్రాన్,షాకీర్, తన్వీర్, ఉప్పరి రవి, కరీం, అక్బర్ పాల్గొన్నారు.

# దేవస్థానం చైర్మన్ పదవిని సిద్దిపేట వాసికి అమ్ముకున్న చరిత్ర మాజీ ఎంపీపీ పుట్ట మధుది

**● లేతకరి రాజబాబు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సేల్ అధ్యక్షులు మహదేవపూర్**



**మహాదేవపూర్, కాళేశ్వరం జూన్ 13 (పిసి డబ్ల్యూ న్యూస్):** ఇక్కడ ఉన్న బి ఆర్ ఎస్ నాయకులను కదాని కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవిని సిద్దిపేట వాసికి అమ్ముకున్న చరిత్ర మాజీ ఎంపీపీ పుట్టది, దుద్దిళ్ళ శ్రీను బాబు ఏనాడు పదవి ఆశించలేదు,పార్టీ అధిష్టానం తన సేవలకు గుర్తించి పదవి కట్టపెట్టారు.శ్రీను బాబు పదవి ఇస్తే నా దుకాణం ముగిసినట్టే అని లోలోపల మాజీ ఎంపీపీ పుట్ట మధు అంతర్మధనం ఎలాంటి పదవి లేనప్పుడే ఈ ప్రాంత ప్రజలకు సేవకుడిగా పని చేశాడు, అలాంటి నాయకునికి పదవులు పదవి అంటే బాధ్యత మాత్రమే నీ అరాచకాలు అక్రమాలు నీ దందాలు అన్ని బైటపెట్టడమే అందులో ఎలాంటి సందేహం అక్కరనే లేదు.టెంపుల్ చైర్మన్ లను మార్కెట్ కమిటీ సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసి పదవులు ఇచ్చిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసు.దుద్దిళ్ళ కుటుంబనిధి పెట్టే చేయి మాత్రమే నీలాగా ఆశించే స్థాయి వాళ్ళది కాదు, నీలాంటి వాడికే అన్నం పెట్టిన చరిత్ర ఆ కుటుంబనిధి.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కానీ నాయకులు కానీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శ్రీను బాబు నమ్ముకొని పది సంవత్సరాలు పని చేసిన వారికి తప్పకుండా న్యాయం జరుగుద్ది, అలాంటి వారికి భవిష్యత్తు కి డొక లేదు,తప్పకుండా మాజీ ఎంపీపీ పుట్ట మధు నీ పార్టీ నాయకులను నువ్వు చూస్కో, మా పార్టీ జోలికి కానీ మా పార్టీ నాయకుల జోలికి వస్తే తప్పకుండా గుణపాఠం చెప్పడం ఖాయం దుద్దిళ్ల కుటుంబానికి ప్రజల మద్దతు ఎల్లవేళల ఉంటది, వాటిని నువ్వు చెరిపేయలేవు, అన్నం పెట్టిన కుటుంబంపైనే విషం చిమ్మే చరిత్ర మాజీ ఎంపీపీ పుట్ట మధుకార్ ది మాజీ ఎంపీపీ పుట్ట మధుకర్ కాంగ్రెస్ నాయకుల కొన్ని పేర్లు తీసి వీళ్లకు పదవులు ఇవ్వడం లేదు అని చెప్పడం హాస్యాస్పదం మహదేవ్ పూర్ లో వామన్ రావు నీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ చేయడం జరిగింది,కోట రాజబాబు గారిని రెండు పర్యాయాలు మహదేవ్ పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ గా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి గా నియామకం చేసినా ఘనత శ్రీధర్ బాబు గారిది,ప్రతీ ఒక్కరు ఆర్థికంగా రాజకీయంగా వాళ్లకు అవకాశలు కల్పించి వాళ్లకు గుర్తింపు నిచ్చింది దుద్దిళ్ళ కుటుంబం శ్రీధర్ బాబు శ్రీను బాబు నిన్ను మాజీ ఎంపీపీ జడ్పీటీసీ నీ చేసినది కూడా దుద్దిళ్ళ కుటుంబమే పుట్ట మధు,ఆ పదవులే నీకు ఇవ్వకపోతే ఈరోజు నువ్వు ఎక్కడ ఉండే వడివో ఆలోచించుకో దుద్దిళ్ల కుటుంబం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఉన్నవారు,వారి పక్కన ఉండటం వర%శీ%గానే భావిస్తాం శ్రీను బాబు చేసిన సేవలు సమాజంలో ఉన్న వారికి తెలుస్తాయి వారి విలువ, సమాజం నుండి వెలివేసిన పుట్ట మధు కి ఎలా తెలుస్తాయి శ్రీను బాబు మంథని నియోజకవర్గనికి సంబంధించిన నాయకుడు వారి సేవలు తెలియాలి అంటే నీ అనుచరులను ఒక్కరోజు శ్రీను బాబు పర్యటనలో ఉండమని చెప్పు, ఇంట్లో నుండి ఉదయం బయటకి వెళితే మళ్ళీ వచ్చేసరికి అర్ధరాత్రి దాటిపోతాది, పరామర్శలు, శుభకార్యాలు చూసుకొని వచ్చి సరికి అది శ్రీను బాబు అంటే తండ్రి శ్రీపాద రావు ఆశయం కొరకు అన్నయ్య దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అడుగు జడలో నడుస్తున్న దుద్దిళ్ళ శ్రీను బాబు నీ కుమారుడు కూడా నీ ఎన్నికలో నీకోసం తిరిగాడు గల్లి గాలికి,నీ కుమారుడి గూర్చి మాట్లాడినమా అది మా సంస్కారం మా నాయకులు నేర్పిన సంస్కారం పిల్లలను కూడా నీ రాజకీయ ఎదుగుదలకు వాడుకుంటున్నావ్ నువ్వు ఏమి రాజకీయ నాయకుడి వి మాజీ ఎంపీపీ పుట్ట.ఆ కుటుంబ నాయకత్వంలో ఒక గొప్ప వరంగా భావిస్తాం, శ్రీధర్ బాబు శ్రీను బాబు ఆధ్వర్యంలో పని చేశాం, దేవుడు అవకాశం ఇస్తే వాళ్ళ కుమారులతో కూడా పనిచేయడానికి సిద్ధం అని తెలియజేస్తూన్న అని అన్నారు

## అన్నారం యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**- యూత్ అధ్యక్షుడు పంచిక మహేష్**

**మహదేవపూర్ , జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ పానం రాజబాబు చిన్నమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో యూత్ సహాయంగా రైస్ బ్యాగ్,నూనె క్యాన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మా యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని కల్పించి యూత్ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పంచిక మహేష్, వైస్ ప్రెసిడెంట్ బోగి దేవరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నీర్ల ప్రభాకర్, కార్యదర్శి మంచినీళ్ల శ్రీకాంత్,కార్యదర్శి నల్ల భూగ శశి కుమార్,యూత్ రిపోర్టర్ కోరితే రవితేజ,బోగిరి మహేష్. ఎస్ డి సల్మాన్, ఉదయ్ రాజు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డా.గడ్డం వివేక్ వెంకటస్వామి

**● ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి ● రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు బొమ్మల మైసయ్య ● రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు డా. పిల్లుట్ల స్వామి**








**హైదరాబాద్,జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సోమాజిగూడ లో చెన్నూరు శాసనసభ్యులు డా.గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో వివేక్ వెంకటస్వామికి మైనింగ్ కార్మిక శాఖ మంత్రివర్యులు గా, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డా.గడ్డం వివేక్ వెంకటస్వామి నీ తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాల విట్టల్, రాష్ట్ర కార్యవర్గం ద్వారా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పూలగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీనవర్గాల దళిత బహుజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కర్షకులకు రైతు కూలీలకు రైతులకు పేద ప్రజలకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీని చేయించాలని, రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే, స్వర్గీయులు కాక గడ్డం వెంకటస్వామి, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహాలను ఏర్పాటు చేసి వారి పోరాటాలు వారి కృషి ఫలితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలలో ప్రచురణ చేయాలని తద్వారా వారి కీర్తి ప్రతిష్టలు సమాజానికి పరిచయం చేయడం కోసం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కులాల యువతి యువకుల పై జరుగుతున్న అగైత్యాలను అక్రమాలను అంతమొందించడానికి చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని, దళితులకు రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలను సక్రమంగా కొనసాగించే విధంగా ప్రభుత్వపరమైన నిధులను కేటాయిస్తూ బడుగు బలహీనవర్గాల పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఆర్థిక సామాజిక పరీక్షలు మెరుగుపడే విధంగా అత్యున్నత సాయికి ఎదగడం కోసం ప్రత్యేక ప్రణాళిక సంసిద్ధం చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా మాలల ఆకుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, రాష్ట్ర మంత్రి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న గడ్డం వివేక్ వెంకట స్వామికి విన్నవిస్తూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్యతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, కాసాల విట్టల్, రాష్ట్ర సలహాదారులు దాసరి రంగస్వామి, మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, చిన్న శంకరంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బందెల సాయిలు, మాలల హక్కుల సాధన సమితి నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు నీరుడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాడియా నరేష్ గ్రూప్ సభ్యులు రాజు మాణిక్యం అనిల్ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్

**● షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**




ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది.ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీ–మ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు– వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు– సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు– తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# అందాల సందడి..



# బాలీవుడ్ లో విషాదం.. కరిష్మా కపూర్ మాజీ భర్త మృతి


హైదరాబాద్: ప్రముఖ బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త, దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలలో ఒకరైన సంజయ్ కపూర్ (53) కన్నుమూశారు. ఇంగ్లాండ్‌లో నిన్న పోలో మ్యాచ్ ఆడుతుండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. ఈ దురదృష్టకర సంఘటన గార్డ్స్ పోలో క్లబ్‌లో చోటుచేసుకుంది. ఆయన మరణవార్త వ్యాపార, సినీ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, పోలో ఆడుతున్న సమయంలో సంజయ్ కపూర్ అకస్మాత్తుగా ఒక తేనెటీగను మింగినట్లు తెలిసింది. దీనివల్ల తీవ్రమైన అలెర్జీ రియాక్షన్ వచ్చి, ఆయనకు ఊపిరాడలేదు. ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. వెంటనే ఆటను నిలిపివేసి, వైద్య సహాయం అందించే ప్రయత్నం చేసినప్పటికీ, ఫలితం లేకపోయింది. ఆయనను బతికించలేకపోయారు.

# కూలీలో ఉంది నేనేనా అన్న అనుమానం

**● నటుడు నాగార్జున వెల్లడి**



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్... నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటు న్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చాడని నాగార్జున చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో నా పాత్ర కీలకంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను. దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను కొత్తగా చూపించబోతున్నాడు. ఇది పూర్తిగా మాస్ ఎంటర్–టైనర్‌గా రాబోతోంది అంటూ నాగార్జున వివరించారు.




# జూలై 18న లాక్ చేసిన హరిహరవీరమల్లు?

ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలు పెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు– గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. పవన్ కళ్యాణ్ ఒదిగిపోయాడని అంటు–న్నారు. మొత్తానికి, ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించే వరకు నమ్మలేం. ప్రకటించినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.



# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?

రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం. కాబట్టి, త్రివిక్రమ్–రామ్ చరణ్ సినిమా ప్రస్తుతానికి ఆగిపోయింది. భవిష్యత్తులో ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చినప్పటికీ, అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టినట్లు– తెలుస్తోంది.

# ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నుంచి ప్రియాంక ఔట్.. రకుల్ ఇన్?

ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. దీంతో దర్శకులు భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా రేంజ్‌లో సినిమాలు తెరకెక్కించేందుకు ఇష్టపడుతున్నారు. అలా తెరకెక్కుతున్న ఓ పాన్ ఇండియా సినిమానే 'రామాయణ్'. నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా.. సౌత్ ముద్దుగుమ్మ సాయి పల్లవి సీత పాత్ర పోషిస్తుంది. కన్నడ రాక్‌స్టార్ యశ్ రావణాసురుడిగా కనిపించనున్నారు. అయితే ఈ సినిమా గురించి ఓ వార్త ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.ఈ సినిమాలో రావణాసురిడి సోదరి శూర్పణక పాత్ర కోసం ప్రియాంక చోప్రాని తీసుకున్నారట. కానీ, ఆమె చేతినిండ ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో ఈ సినిమా నుంచి బయటకు వచ్చేసి టాక్. అయితే ప్రియాంక స్థానంలో ఆ పాత్రకి రకుల్ ప్రీత్ సింగ్‌ను సంప్రదించారని.. ఇంత పెద్ద ప్రాజెక్టులో భాగం కావడమే సంతోషంగా భావించిన రకుల్ వెంటనే ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పాత్ర కోసం రకుల్ లుక్ టెస్ట్ కూడా జరిగిందట. మరి ఈ వార్తల్లో ఎంతవరకూ నిజం ఉన్నదో అనే విషయం తేలాల్సి ఉంది. ఇక రామాయణ్ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తొలి భాగం వచ్చే ఏడాది దీపావళికి రెండో భాగం 2027లో విడుదల కానుంది.



# కుబేరా ప్రీఈవెంట్ వాయిదా...15కు రీషెడ్యూల్




ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. అహ్మదాబాద్ విమానప్రమాదం కారణంగా వాయిదా వేశారు. ధనుష్, రష్మిక ,నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో శుక్రవారం 'కుబేర' ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావించింది. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఆ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరిగి జూన్ 15న ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పింది. ముందు అనుకున్నవిధంగానే హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమం జరగనుందని తెలిపింది. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయని పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో దీనిని విడుదల చేయనున్నట్లు– చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర' ఈనెల 20న విడుదల కానుంది.